



అమ్మదిష్టి, నాన్న దిష్టి, అన్నీ పోవాలంటూ భోగిపళ్లు పోయడం ప్రత్యేకత. చిన్నపిల్లలున్న ఇళ్ళలో భోగిపండుగ శోభను చూసి తీరాల్సిందే. భోగిపండుగ నాడు పసిపిల్లలకు భోగిపళ్ళు పోసే ఆచారం చాలా ప్రాంతాల్లో వుంది. భోగిపళ్ళు పోయడం పీడపరిహార్థం అంటారు. ఇలా పోసిన రేగుపళ్ళు, చెరుకుముక్కలను ఎవరూ తినరు. పారబోస్తారు. పిల్లలకి కొత్త బట్టలు తొడిగి అలంకరించి పూలజడలు కుట్టి పీటలపై గానీ, కుర్చీపైగాని కూర్చోబెట్టి రేగుపళ్ళు, చెరుకుముక్కలు, సెనగలు, చిల్లర పైసలు కలిపి పిల్లలకు దిష్టితీసి తలమీద పోస్తారు. భోగిపళ్ళు పోయడం ద్వారా పిల్లలకు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయిని భావిస్తారు. విష్ణుమూర్తికి ప్రీతిపాత్రమైన రేగుపళ్ళను పిల్లల తలపై పోస్తే శ్రీహరి ఆశీస్సులు పిల్లలకు లభించి ఆయురారోగ్యాలు వృద్ధి, పిల్లలకు తగిలే దిష్టిపోవాలని, భోగి పురుషుని ఆశీర్వాదం లభిస్తుందని భావిస్తారు.

తెలుగిళ్ళ లోగిళ్లలో... బొమ్మల కొలువులు... పేరంటాలు అన్నీ సంక్రాంతి సంబరాలే.

తెలుగువారి పెద్దపండుగ్గా పెద్దపీట వేసుకుని ప్రత్యేకంగా కూర్చున్న ఈ సంక్రాంతి... కేలండర్ మారగానే వచ్చే తొలిపండుగ. పాత ఏడాదికి సెలవు చెప్పేసి, కొత్త సంవత్సరాన్ని హృదయపూర్వకంగా ఆహ్వానించిన తర్వాత మొదటినెల మధ్యలో వచ్చే పండుగ. ఓ రకంగా రైతన్నలకు పంటలు చేతికివచ్చే పండుగ. పల్లెలన్నీ ఆకుపచ్చతనంతో కళకళలాడే పండుగ. ఈ మూడు రోజుల పండుగ విశిష్టతను ఒక్కొక్కటిగా తెలుసుకోవాలంటే చాలానే ఉంది. భోగిపండుగను ఇంద్రుడికి అత్యంత ప్రీతిపాత్రమైనదిగా భావించడం అనాదిగా వస్తోంది. చలిపులి పంజావిసురుతున్న కాలంలో విచ్చేసే ఈ పండుగల్లో తెల్లవారుజామునే లేచి, ఇళ్ళముందు చలిమంటలు కాచుకోవడం.. మరచిపోలేని మధుర దృశ్యం. భోగినాడు వేసే ఈ చలిమంటలను భోగిమంటలుగా పిలుచుకోవడం ఓ సరదా. ముందురోజే చిన్న పిల్లలంతా వాడావాడా తిరిగి మంటల్లో కాలి బూడిదయ్యేందుకు వీలైన పనికిరాని చెక్కలు పాత వస్తువులు సేకరించి, పొద్దునే లేచి... వాటిని మంటల్లో వేస్తారు. ఇంకా దట్టంగా మంచు కురుస్తూ చిక్కటి చీకటి అలుముకున్న ఆ వేళలో... వేయి నాలుకలుగా విస్తరిస్తున్న ఎర్రెర్రని ఆ మంటలకూ ఓ సంకేతం ఉంది. ఇన్నాళ్ళ జీవనయాత్రలో అడుగడుగునా అనివార్యంగా ఎదురయ్యే అపజయాలు, అరిష్టాలు ఈ మంటలలో కాలి బూడిదలవుతాయట. మనకున్న సమస్యలన్నీ కాలిబూడిదకావాలనీ కొత్తజీవితాలు ప్రారంభం కావాలని కోరుకుంటాం. సంవత్సరాది ఒక రోజు పండుగే? సంక్రాంతి మూడు రోజుల పండుగ. ●


**SRI RAJARAJESWARI JEWELLERY**

The Oldest Jewellery Shop in Pondy Bazaar

81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.
Phones : 28152387, 28154653

*The Purest Treasurer Mortal Times Afford is Spotless Reputation*

*We Provide your comfortable Stay and Tasty Food Hospitality*

**Bhimas Deluxe Hotel**

(PROPRIETORS BHIMAS HOTELS LIMITED)

34-38, G.Car Street (Near Railway Station),
TIRUPATI - 517 501 (A.P.)
Phone : 0877-2225521, 6669199, Fax : 2225471
Website : www.bhimasdeluxehotels.com
E-mail : bhimasdeluxe@rediffmail.com

Beautiful City - Beautiful Hotel



DO NOT MISS

Foreverar your Serivice in the Heart of Visakhaparnam

HOTEL Daspalla

Suryabagh, Visakhapatna - 520 020, A.P., India.
Ph : 2564825 (6 Lines), 2563141 (4 Lines), Fax : 91-0891-2562043
E-mail : dspvizag1@rediffmail.com, Visit us at : www.daspallahotels.com
Call National Toll Free No. : 1800-425-4225

## భగవద్గీత ఎన్నో ప్రపంచ భాషల్లో వెలువడింది

### -ఒక మతగ్రంథం కానే కాదు-

సమున్నత సాంస్కృతిక విలువల్నీ చారిత్రక వారసత్వ సాంప్రదాయాల్ను వృత్తిపరవర్ణ వ్యవస్థల్ను, త్యాగభావాన్నీ మరచి మొరచిన వారిని దేశం క్షమించదు. దేశమంటే మట్టే. ఆ మట్టి నుంచీ మాణిక్యాలూ పుట్టాయి. మాణిక్యాల్లాంటి మనుషులూ పుట్టారు. తమ మాణిక్య సంపదనంతా దేశాభ్యుదయానికి ధారవోసి, దేహంపై కప్పుకునే వస్త్రం లేకుండా దేశోన్నతికి కృషి చేసారు. తమ సిరిసంపదలు సర్వాన్నీ దేశానికే అర్పించారు.

వారెవరు? వారిపేరులేంవీ? వారి త్యాగాలు ఎలాటివీ! వారెంతటి త్యాగమయులు? కులాన్ని తలచారా? మతాన్ని తలచారా? ప్రాంతానికి కట్టుపడ్డారా? వైషమ్యాలెరుగుదురా? వైవిధ్యమెరుగుదురా? విభజన లెరుగుదురా? విధ్వంసమెరుగుదురా? వివేకహీనులా? అన్నిటినీ తెలియ చేస్తుంది ఒక్కటే ప్రముఖాంధ్ర పత్రికొక్కటే. అందర్నీ యెఱుకపరుస్తుంది. జాతీజీవనగమనానికి అవసరమైనది ప్రధాన అంగం దేశం. దేశ రాజకీయం జాతి స్వరూపంలో సామాజికి వ్యవస్థను చిన్నాభిన్నం కాకుండా, భద్రంగా నిలపడానికి హిందూ ధర్మం, హిందూ జాతి ఏర్పడింది. ఒక మతముగా రూపొందని సనాతన ధర్మమే హిందూ ధర్మం.

హిందూ అన్నది స్వపర భేదం లేనిది. ధర్మం కలది తప్ప, మతం కాదు! అన్ని ధర్మాల మూలస్థానం హిందూ ధర్మం.

కుటుంబంలోని వ్యక్తుల మహోన్నత జీవితాల్నీ, జీవనగమనాన్ని బట్టి 'వంశం' అనే ఉన్నతమైన స్థానాన్ని మనిషి పొందగలడు.

'భగవద్గీత'ను జాతీయ గ్రంథముగా పేర్కొనబడడం సమంజసం. ఆ గ్రంథముపై మూర్ఖవాదనములు చేయడం మూర్ఖత్వం. రామాయణ గ్రంథమువలె ఎన్నో దేశాల వాళ్లు ఎన్నో భాషల వాళ్ళు తమ తమ దేశాల్లో తమ తమ భాషల్లోకి అనువదించుకుని భగవద్గీత పఠనం చేస్తున్నారు.

మనిషి ఆహార స్వీకరణం నుంచీ మరణం వరకూ, ఏదేదియుక్తమో, అయుక్తమో చెప్పబడిన మార్గదర్శిక గ్రంథం. అది హిందూమతమును గురించిగాని, అన్యమతములను గురించిగానీ ప్రస్తావించలేదు. మనిషి సోమరి గాకుండా కర్తవ్య నిర్వహణాయుక్తతను సూచించిన సన్మార్గ జీవనభాష్యం. కర్తవ్యలోపమున్నవాడు కలత చెందుతాడనీ, కర్తవ్యం (పని చేయడమే) మనిషి ధర్మమనీ– ఓ ధర్మమూర్తి వివరించాడు. ధైర్యసాహసాలు కలిగి ఉండమన్నాడు. అందరూ మెచ్చే లౌకిక ధర్మమాచరణమే భగవద్గీత.




## కెనడా ఆంధ్రుల శుభాకాంక్షలు

శ్రీ గోటేటి శ్రీరామారావుగారికి అనేక నమస్కారములతో క్షేమం క్షేమం.

తెలుగుదేశానికి దూరంగా వుంటున్న విదేశీ ఆంధ్రులకు మీ పత్రిక ద్వారా అచ్చుటి నేటి సామాజిక, సాంస్కృతిక స్థితిగతులనే కాక అనేక దేశాలలో నివసిస్తున్న తెలుగువారి జీవిత విధానాలనూ తెలుపుతున్నారు. ఇంకా తెరమరుగైపోయిన అన్ని రంగాలలోని తెలుగు ప్రముఖులనెందరినో పరిచయం చేశారు. ఇంకా అటు ఆధ్యాత్మికత నుంచి, ఆధునికత వరకు అందిస్తున్న ప్రముఖాంధ్రకు రెండు పదులు నిండిన ఈ సందర్భంలో శ్రీ గోటేటివారిని అభినందిస్తున్నాం. 82 వసంతాలు నిండినా అలుపెరుగక తెలుగు భాషా సేవ చేయడం ఒక్క శ్రీరామారావు గారికే చేతనయింది.

ఆధ్యాత్మిక రామాయణాన్ని వ్రాసి మాకందిచ్చిన శ్రీరామారావుగారిని ఆ శ్రీరాముడు ఆయురారోగ్య ఐశ్వర్యములతో అనుగ్రహించ ప్రార్థన.

అనేక ప్రణామములతో
**అనసూయ భాస్కరరెడ్డి**
**శ్రీ సంపత్ కుమార్** టొరంటో (కెనడా)

**గమనిక:** శ్రీ సంపత్‌కుమార్ 'నాకు తెలుగు వ్రాసే అలవాటు తప్పింది' నా బదులు నీవు వ్రాయుము అని చాలా కాలంగా చెబుతున్నా, నేను అనుకుంటున్నా, ఇంత కాలయాపన చేసినందుకు క్షమించ ప్రార్థన.

## అభినందన లేఖ

ఆత్మీయ సోదరులు శ్రీగోటేటి వారికి,

నమస్సులు. క్షేమం. ఈ రోజు మీ పేర ఒక చిరుకానుకగా చెక్కు పంపిస్తున్నాను. అది స్వీకరించమనవి. ఎంత శ్రమకోర్చి ఈ వయసులో పత్రికను సర్వాంగసుందరంగా అత్యంత విలువలతో కూడిన వ్యాసాలతో తీసుకురావడం అందరికీ సాధ్యమయే పనికాదు. మీ సేవకు ధన్యవాదాలు. తెలుగు సరస్వతి ఉన్నంత కాలం మీరు చిరంజీవిగా మిగిలిపోతారు. రాగోదయం కాపీలు లేవు. 'రాభీలు' సమగ్ర సంపుటి పంపుతున్నాను. మీరో కోరిన నా గురించిన ఆంధ్రప్రభలో వచ్చిన ఆర్టికల్, భీమన్న బయోడేటా పంపిస్తున్నాను. చూడండి.


నమస్సులతో
మీ **హైమవతీ భీమన్న**

## గోబ్రాహ్మణ హితాయచ
## పరంధాముడైన శ్రీకృష్ణుడు బ్రాహ్మణ హితుడు

**బ్రహ్మ విద్బ్రాహ్మణో బ్రహ్మీ**
**బ్రహ్మజ్ఞో బ్రాహ్మణ ప్రియౌ**

–అని భీష్ములవారు శ్రీకృష్ణుని స్తుతిస్తూన్న విష్ణు సహస్రనామంలోని పైపంక్తే ఇందుకు నిదర్శనం!

గోవు– బ్రహ్మజ్ఞానపరుడైన బ్రాహ్మణున్ని ఈ భారత ధరణీ గౌరవించాలి. గోవును హింసిస్తూండడం గర్హించదగినది. వేద పురాణముల్లో ముఖ్యంగా ఉదహరింపబడిన కామధేనువు అంశ కపిలగోవు. బ్రహ్మ అంశ బ్రాహ్మణుడు బ్రహ్మజ్ఞుడు గాయత్రీ అనుష్టానం చేసినవాడే బ్రాహ్మణుడు. బ్రహ్మజ్ఞానపరుడు. పురహితమును కోరువాడౌటచే పౌరోహితుడనుచు పిలువబడుచున్నాడు.



# గీతా సుబ్బారావు

## వ్యాసాల్లో వ్యంగమూ ఉంటుంది - ధర్మసారమూ ఉంటుంది!

గీతా సుబ్బారావు చక్కటి పేరు. నేను సంపాదకత్వం వహించిన 'పాపాయి' పత్రికలో చక్కని బొమ్మలూ, కథలూ వ్రాసేవారు. ఎప్పుడూ నేను కనిపించినా మీ 'పాపాయి' పత్రికలో చక్కని కథలు వేసారు – అంటూ గతాన్ని గుర్తింపచేస్తారు. విజయవాడలో 'గీతా ఆర్ట్సు' నెలకొల్పి, సినిమా పబ్లిసిటీ డిజైన్సు వ్రాస్తూ, గాంధీనగర్‌లోని చలనచిత్ర పంపిణీ సంస్థలందరికీ తలలో నాలుకగా మంచి బిజీగా ఉన్నప్పుడు కూడా 'పాపాయి' విషయాలను గుర్తుచేసేటప్పటికి ఏఁమో తెలియని ఆనందమూ, గతంలో నేను చీకు చింతలు లేకుండా ఉండిన నూనుగు మీసాల వయసూ గుర్తుకు వచ్చేది.

ఆయన హైదరాబాదుకు మకాము మార్చిన తరువాత 'కాము'గా లేరు. 'తెలుగు విద్యార్థి' పత్రిలో 'గోముగా' రాజకీయాలపై వ్యంగ్యాత్మక వ్యాసాలు వ్రాస్తూంటే– ఆ రోజుల్లో ఆంగ్లంలో వచ్చిన 'శంకర్ వీక్లీ' నెమరుకు వచ్చేది. అందుకు 2010 జనవరి సంచికలో ప్రచురింపబడిన వ్యాసాన్ని సోదోహరణంగా సంగ్రహంగా పొందుపరుస్తున్నాను.

ఎల్లప్పుడూ నవ్వుతూ, నగుమోముతో పలుకరిస్తూ పులకింపచేసే గీతా సుబ్బారావు నిండు నూరేండ్లు నవ్వుతూ జీవించాలని ఆశీర్వదిస్తున్నాను! జీతేరహోబేటా!

### ఏది నీది... ఏది నాది...!

అమ్మా! మనం ఏ ఊరివాళ్ళం? మనం ఆంధ్రా వాళ్ళమా? తెలంగాణా వాళ్ళమా? – అంటూ అడిగాడు మూడో క్లాసు చదువుకుంటున్న బుజ్జిగాడు వాళ్ళ అమ్మని.

నాకు తెలీదు మీ నాన్ననే అడుగు... అని చెప్పింది వాళ్ళ అమ్మ.

బుజ్జిగాడు వాళ్ళనాన్న దగ్గరికివెళ్లి ఇదే ప్రశ్న అడిగాడు.

బుజ్జివాళ్ళ నాన్న కాస్త చిరాకుపడ్డాడు. నీకెందుకురా ఈ పెద్ద ప్రశ్నలు? చదువుకోమని స్కూలుకు పంపితే నువ్వు నేర్చుకుంటున్నదిదా.. అంటూ విసుక్కున్నాడు.

స్కూల్లో నేను బుద్ధిగానే ఉన్నాను. కానీ నా స్నేహితులే నువ్వు ఎక్కణ్ణుంచి వచ్చావు? ఏ ఊరు మీది? అని అడుగుతున్నారన్నాడు బుగ్గమూతితో.

ఈసారి ఎవరడిగినా... నేను అమెరికా నుంచి వచ్చాను... ఇక్కడి ఊరిపేర్లు నాకు తెలియదని చెప్పు అని చెప్పాడు నాన్న. అంతలో బుజ్జిగాడి అమ్మ వాళ్ళ నాన్నకు కాఫీ ఇచ్చింది– ఇస్తూ "ఇంతకీ మనం ఏ ఊరివాళ్ళం? మీదేమో వరంగల్లు.. నాన్నదేమో శ్రీకాకుళం. మనం వచ్చింది చెన్నయ్ నుంచి. ఎవరైనా అడిగితే మనం ఏ ఊరివాళ్లమని చెప్పాలి?"

అబ్బ... నీక్కూడా ఈ సందేహం వచ్చిందా? అన్నాడాయన.

నిజం... ఈ సందేహం బుజ్జి వాళ్ళమ్మకే కాదు. హైదరాబాదులో ఉన్నవాళ్ళందరికీ ఇలాంటి సందేహం వస్తూనే వుంది. నిజం చెప్పాలంటే... తెల్లారి లేచిన తర్వాత పొట్టతిప్పలు పడుతూ కాందిశీకుల్లాగా అన్ని ఊళ్ళు తిరుగుతాం. నాలుగు డబ్బులు ఎక్కడ దొరికితే అక్కడ ఉండిపోతాం. ఈ దేశంలో సామాన్యులకు సొంత ఊరు ఉండదు. బ్రతకడానికి బ్రతుకుతెరువు ఎక్కడ దొరికితే అక్కడే ఉంటాం! కాయకష్టం చేసుకుంటూ బ్రతికేవాళ్ళకి 'కూలిడబ్బులు' ఎక్కడ దొరికితే అదేవాళ్ల ఊరు. ఉద్యోగరీత్యా ఎక్కడికి పొమ్మంటే అక్కడికి పోతాం. ఏ ప్రాంతంలో ఉంటే ఆ ప్రాంత భాష నేర్చుకుంటాం. అక్కడ బ్రతికిన నాలుగు రోజులూ.. ఈ ఊరు మనదిరా.. ఆ రోడ్డు మనదిరా.. అనుకుంటూ బ్రతికేస్తాం. ప్రస్తుతం సామాన్యుడు జీవనోపాధిని వెదుక్కుంటూ దేశమంతటా దేశదిమ్మరిలాగ తిరుగుతూనే ఉన్నాడు. ఏదో విధంగా బ్రతుకుతున్నాడు. అంతేగానీ, రాజకీయ నాయకుల్లాగా – ఈ ఊరు నాది.. ఈ ప్రాంతం నాది... ఈ నేల నాది.. అనుకోవడం లేదు. రోడ్డుమీద నడుస్తూ.. నడుస్తూ ఏ సిటీ బస్సు కిందో... ఏ ఇసుక లారీ కిందో పడ్డాం అనుకోండి. అక్కడితో మన జీవితం ఫినిష్! ఏ ఊరైనా.. ఏ ప్రాంతమైనా మనిషి దేహంలో జీవం ఉన్నంతవరకే! ఈ ప్రాంతం నాది.. ఈ ఇల్లు నాది అని ఆశలు పెంచుకుంటాం. మనకంటే ముందు పైకి పోయినవాళ్లు చాలామంది... ఈ ప్రాంతం నాది.. ఈ రోడ్డు నాది.. ఈ ఇల్లు నాది అనుకున్నవాళ్ళా. ఇవాళ మన రాజకీయ నాయకులు కొందరు హైదరాబాద్ సిర్ఫ్ హమారా అంటున్నారు. నిజంగా హైదరాబాద్ వాళ్ళదే! ఊరంటారా? ఈ జంట నగరాలు నిర్మించిన అన్నదమ్ములు– హైదర్ అలీ, సికిందర్ అలీ బ్రతికిలేరు కాబట్టి ఈ మాట అంటున్నారు. అదే వాళ్ళు బ్రతికుంటే... వీళ్ళకు బొందపెట్టి ఉండేవారు అవునా? జీవితంలో మనిషికి ఏదీ శాశ్వతం కాదు. **అద్దె కొంపరా ఈ జీవితం** అని పెద్దలంటారు. మనం అద్దెకు ఉన్న ఇల్లు మనదే అనుకోవడం ఎంత అవివేకమో... ఎక్కడో శ్రీకాకుళం నుంచి వచ్చి ఇక్కడ ఓ ఇల్లు కట్టుకుని నలుగురు పిల్లల్ని కని... ఈ ఇల్లు నాది... ఈ ప్రాంతం నాది.. అంటూ విరగబడటం సమంజసమా? అందుకే నన్ను ఎవరైనా మీ ప్రాంతం ఏదీ అంటే మాది అమెరికా.. ఈ మధ్యనే వచ్చాం... అని చెబుతూ ఉంటాను. అప్పుడు ఆంధ్రా – తెలంగాణా – రాయలసీమ అనే తేడాలుండవు. ఏమంటారు? ●



నవ్వుల రాయుడు
నవ్వించే రాయుడు 'గీతా'




*If you want Comfortable Stay - Stay at*


badam group

**BADAM BALAKRISHNA HOTEL**

6-1-1081, Lakdi-ka-pool, Hyderabad - 500 004.
Grams : HOTELKRISH
Phone : 23231652, 23231653, 23231654, 66784151, 66784153
Fax : 040 66663114

# జాతీయ జెండాపైకి ఎగురుతుంది!
# జాతికి సేవచేసినవారు నేలకొరుగుతారు!!

## -గుండు వేంకటకృష్ణమూర్తి - భార్య లక్ష్మీనరసమ్మ కథ-



*"మనం సంపూర్ణ స్వాతంత్ర వార్షికోత్సవ హర్షంలో ఉన్నాం. ఈ మువ్వన్నెల జెండా మధ్య ధర్మచక్రం రావడానికెందరు ఆహుతి అయ్యారో తెలుసుకోవాలి. ముఖ్యంగా ఆంధ్రుల్లో సామాన్య కుటుంబీకులు అసాధారణ త్యాగంతో, ఆహుతి అయ్యారని ఓ కన్నీటి చుక్క విడవండి..."*



**నా**కు చిన్నప్పుడే అమ్మా, నాన్న చనిపోవడం వల్ల గుంటూరు జిల్లా నూతక్కిలో మేనమామ దగ్గర పెరిగాను. ఆయనే పెళ్ళి చేశారు. అదే నాకు పుట్టిల్లు. ఒకసారి పురిటికి వచ్చి నూతక్కిలో వున్నాను. కాన్పు జరిగాక కొన్ని రోజులకి మా మామగారి దగ్గర్నుంచి పోస్టుకార్డు వచ్చింది. 'కొడుకుని పోలీసులు అరెస్టు చేశారు. జైలుశిక్ష పడింది. సబ్‌జైలులో ఉన్నాడు. మరో వారం రోజుల్లో రాజమండ్రి సెంట్రల్‌జైలుకు తరలిస్తారు" అని ఆ పోస్టు కార్డు సారాంశం.

నాకు వారిని చూడాలని ఆరాటం. మా మేనమామ మనిషిని సాయం ఇచ్చి ఏలూరికి పంపారు. పసికందుని భుజాన వేసుకుని వెళ్ళి, మా వారిని రైల్వేస్టేషన్‌లో పోలీసులు రైలెక్కిస్తున్నప్పుడు చూశాను. ఇద్దరిద్దరు కార్యకర్తలకి కలిపి సంకెళ్ళు వేసి ఉన్నాయి. నాకు కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. వారి దగ్గరకెళ్ళి, "నేను ఎక్కడ వుండను?" అని అడిగాను. "నీకు ఎక్కడ ఉండాలనిపిస్తే అక్కడ వుండు. ఏడవకు, ఇది పవిత్రమైన ఉద్యమం. దేశానికి సంకెళ్ళు పోవడం కోసం ఈ సంకెళ్ల వేయించుకున్నాం. నాలాంటి వాళ్ళు లక్షల్లో వున్నారు" అని ముక్తసరిగా అన్నారు. ఆయన మాటలు అప్పుడు నా ఏడుపుని ఆపలేకపోయాయి. అవే ఇప్పుడు గుర్తొస్తే గర్వమనిపిస్తుంది. ఆయన జైల్లో ఉన్నప్పుడే నా రెండో కాన్పులో పుట్టిన పసిపిల్ల కొన్ని నెలలు జీవించి చనిపోయింది. ఆయన ఉద్యమంలో ఉధృతంగా తిరగటంతో ఎప్పుడు అరెస్టు అవుతారో, ఎప్పుడు లాఠీ దెబ్బలు పడతాయో, ఎప్పుడు అజ్ఞాతంలోకి వెళ్తారో, ఎప్పుడు జైలుకెళతారో తెలీకుండా తిరిగిన కాలంలో మాకు ఇద్దరాడ పిల్లలూ, ఇద్దరు మగపిల్లలూ పుట్టారు. పుట్టి, కొన్ని మాసాలో, ఒకటి రెండేళ్ళో పెరిగి చనిపోయారు. నలుగు పిల్లలు చనిపోయారన్న బాధ నన్ను వెంటాడుతుండేది. అయినా ఆయన నిస్వార్థ దేశభక్తుడని గర్వపడుతూండేదాన్ని.

స్వాతంత్ర మార్గాన సలుపు సమరానా
చచ్చినా, బ్రతికినా స్వర్గంబు మనదే

– ఏ తెలుగు సినిమా కవి వ్రాసాడో గానీ, నా మనంలో నిలిచిపోయిన పాట, గాంధీగారి స్వాతంత్ర్యోద్యమంలోకి ఉరికి, ఆస్తిపాస్తులు పోగొట్టుకున్న తెలుగువారెందరో ఉన్నారు. రెండుచేతులకూ కలిపి పదివేళ్ళే ఉండడం వలన– వందలకొలదీ త్యాగులను, మానధనులను కేలెత్తి చూపలేకపోతున్నాం.

పశ్చిమగోదావరి జిల్లాలోనే ఇలా ఎందరో ఆహుతిఅయ్యారు. ఇలాంటి త్యాగ ధనుల యిల్లాలు, శ్రోత్రియ బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి, ఏలూరులోని భర్త యింటికి కాపురానికి వచ్చింది. అప్పటికి ఆమె వయస్సు 14 సంవత్సరాలే. ఆ కుటుంబం నిప్పును కూడా కడిగి శుభ్రం చేసుకునే సాంప్రదాయం కుటుంబం. వారిది మధ్యతరగతి కుటుంబం. మామగారు పెద్దవారు. అత్తగారికి చూపు ఆనదు. ఒక్కడే కొడుకు. అయితే ఆమె భర్త ఆమెకన్నా ఓ పన్నెండేండ్లు పెద్దయేమో! ఆయన ఏలూరులో పేరుమోసిన లాయరుగారి వద్ద గుమాస్తా. వాళ్ళకెంత ఆదాయం ఉంటుంది ఆదాయం ఉందోలేదోగాని కావలసినంత దేశభక్తి ఉంది. ఎండా, వానా, పవలూ రాత్రుళ్లలో ఉద్యోగం. దొరికిన విరామ సమయాల్లో లేదా దేశభక్తిని వంటిన పులుముకున్న కారణంగా కాంగ్రెసు ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటుండే వాడు. ఏవో తీరిక సమయాల్ను చూసుకునో, చేసుకొనో భర్త రాజకీయాల బిజీ, ఆమె ఇంట్లోని వృద్ధులైన అత్తమామలకు సపర్యలు చేస్తూ, పగలు లేచింది మొదలు, నే వెళ్ళొస్తానమ్మా నా డ్యూటీ అయిపోయిందని సూర్యుడు చెబుతూ వెళ్ళి, చంద్రుడొచ్చి జాము పొద్దయ్యే వరకు ఉన్నా ఆమెకు అవిశ్రాంత సంసార చాకిరీయే. ఆ రోజుల్లో మొజాక్ రాళ్ళు, మొబయలు రాళ్ళు ఉండే ఇళ్లు లేవు. మట్టినేల యిల్లు. ప్రొద్దుటే పేడతో అలకాలి, ముగ్గులు పెట్టాలి. అప్పుడు పొయ్యిలో కట్టెలు పెట్టి వంట వండుకోవాలి. మధ్యతరగతి కుటుంబం కాబట్టి పనిమనుష్యులూ, కూలీలూ ఉండరు. ఎవరింటికి వారే పనిమనుషులు. వచ్చే అతిథులకూ భోజనాలు, ఆచార వ్యవహారాల పాటింపుకు మినహాయింపు లేదు.

ఆ వృద్ధ దంపతుల కొక కూతురున్నప్పటికీనీ పెళ్లయ్యి, యెక్కడో దూరంగా ఉంటుంది. దానితో ఆ గృహిణి నా యిల్లూ, నా కుటుంబం అనే ధోరణిలో జీవితాన్ని స్థిరం చేసుకుంది. కొంతగా పాడి ఉండడం వలనా, పాలు, పేడా కొనుక్కొనే అవసరం లేదు. గడపదాటే పనిలేదు. అలాటి గడపదాటని గృహిణి ఆవిడ. ఇంత చెప్పినవాణ్ణి, మతిమరుపుతో ఆమె పేరు చెప్పలేదుగా!

(తరువాయి 20వ పేజీలో)

(**19వ పేజీ తరువాయి**) ఆ మహనీయ తల్లిపేరు గుండు లక్ష్మీనరసమ్మ. ఏలూరుకు చెందిన లక్ష్మీనరసమ్మగారు పూర్ణాయురారోగ్యంతో నిండు నూరేండ్ల శతవత్సరములు సౌభాగ్యం ఆ కుటుంబీకులకు కలుగచేసారు. లక్ష్మీనరసమ్మగారు 99వ యేట అనగా 2010 సంవత్సరం ఆగస్టులో యిచ్చిన విశేషాలనే ఇందుపొందుపరుస్తున్నాం.

లక్ష్మీనరసమ్మగారు పెండ్లయి 1924 సంగములో ఏలూరు అత్తగారింటికి కొచ్చిన కొద్ది రోజుల్లోనే– ఎవరో వీధి గుమ్మం దగ్గరకి వచ్చి వాళ్ళ మామగారితో – 'మీ అబ్బాయిని గడియార స్తంభం దగ్గర పోలీసులు లాఠీలతో కొట్టారు. అలా కొట్టిన దెబ్బలు తలమీద తగిలి రక్తం కారిపోతూంది' అని చెప్పిన మాటలు వినేసరికి నా కాళ్లూ చేతులూ అచేతనమయ్యాయి. శరీరమంతా కంపించినట్లయింది. ఏఁవీ పాలుపోలేదు. మామగారు నన్ను చూసారు. వారికీ కంగారే! పైకి నిబ్బరంగా ఉన్నారు. నన్ను కంగారుపడొద్దు నే వెళ్ళి తీసుకుని వస్తానని వెళ్ళి, ఇంటికి తీసుకుని వచ్చారు. రక్తసిక్తమైన శిరాన్నీ, శరీరంపై జారిన రక్త చారల్నీ చూచి హడలిపోయాను. మామగారు ఇంగ్లీషు వైద్యునిచే చికిత్స చేయించారు. ఆయన కోలుకునేవరకూ ఓ పసిపిల్లవాణ్ణి చూచుకున్నట్లు చూసుకున్నాను.

ఆయన నేను కాపురానికి రానప్పట్నుంచీ స్వాతంత్ర్యోద్యమాల్లో తిరుగుతున్నారుట. పోనీ ఆ రోజు తిన్న దెబ్బలకు రక్తసిక్తమైన ఆయన 'సైమన్ గోబాక్' ఉద్యమంలో పాల్గొన్నారు. ఏలూరు బజారు నుంచీ ఊరేగింపుగా వెడ్తూంటే పోలీసు లాఠీలు వారిపై విరుచుకుపడడమే కాకుండా, వారిని పోలీసుస్టేషన్‌లో బంధించారు. ఈ విషయం నన్ను మరింతగా దిగాలు పరిచింది. కన్నీరు కార్చడం– మామగారు చూడడం– పైతుండు వేసుకుని పోలీసుస్టేషన్‌కు వెళ్ళడం, వారిని మళ్ళీ విడిపించుకుని రావడం జరిగింది. మా మామగారు నలుగురిలోను పేరుమోసిన వ్యక్తి. ఆయన్నుచూచి పోలీసుస్టేషన్‌లోని అధికారులు 'మీ అబ్బాయిని తీసుకుని వెళ్ళండి' యని మర్యాదగా చెప్పి వదిలేసారు. కానీ ఆయనేమో అక్కణ్ణుంచీ కదలిరాలేదు. తనతో మరో ముగ్గురిని పోలీసులు బంధించారు. వాళ్ళను కూడా విడిచిపెడితేనే కదలివస్తానన్నారు. చేసేదేఁవీలేక మామగారు యింటికి వచ్చి, కూర్చోనైనా కూర్చోకుండా– విషయాన్ని చెబుతూ 'ఇదమ్మా మీ ఆయన మంకుతనం' అని నిట్టూర్పు విడిచారు. ఆ మాటలతో నాలోని దుఃఖం మరింతగా పెరిగింది. కనులు కూడా నీరు కార్చలేని నిస్సత్తువకు గురయ్యాయి. మరోపార్శ్వంగా ఆయన పట్ల ఏదో తెలియని గౌరవం పెరిగింది. ఆయన కాపురానికి వచ్చిన కొత్తలోనే చెప్పారు. 'గాంధీగారు చెప్పినట్లు నీవు ఖద్దరు చీరలనే ధరించాలి; మిల్లు బట్టలు ధరించకూడదన్నారు. ఆయన ఖద్దరు వస్త్రాలు ధరించాలని ప్రచారం చేసేవారు. మా ఇంట్లో ఉన్న రాట్నం త్రిప్పుతూ నూలువడికేవారు. ఆ నూలును తీసుకుని వెళ్ళి ఖద్దరు వస్త్రాలను తెచ్చుకునే వారు. – ఇది వారి కథైతే..

**"ఇక్కడ నేను మా నాన్న విస్సంరాజు గారిని గురించి ఓ విషయం చెప్పక తప్పదు. ఆయన సహాయ నిరాకరణోద్యమానికి ముగ్ధులై - ప్రభుత్వోద్యోగానికి రాజీనామాచేయడమే గాకుండా ఓ ప్రబోధనా గీతాన్ని వ్రాసి, బడిపిల్లలచే పాడించేవారు.**

**రాట్నమునుగొని నూలువడకండీ!**
**రతనాల ఏకుల రాట్నమే భాగ్యమనుకోండీ!**
**కవ్వము, రాటంబు తిరిగిన**
**కరువుండబోదని పెద్దలందురు**
**కనుకనే మన పూర్వులెన్నడు**
**కరువులు కంట్రోళ్ళు యెరుగరు**

–అన్నది ఈ వ్యాసం వ్రాస్తున్నప్పుడు నా వీనుల్లో ప్రతిధ్వనించింది.

ఓ రోజు లక్ష్మీనరసమ్మగారి భర్త ఉప్పుసత్యాగ్రహంలో పాల్గొని ఉప్పు తయారు చేసి అమ్ముతూ పోలీసుల లాఠీ దెబ్బలు తినడమే కాకుండా, పోలీసులు అరెస్టు చేయడం కూడా జరిగింది. ఆయన పోలీసు దెబ్బలకు వెరచేవారు కాదు. ఇలా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొవడం, దెబ్బలు తినిరావడం, ఇంటికి వచ్చిన ఆయనకు నేను కాపడం పెట్టడడమూ ఓ నిత్యకృత్యమనే చెప్పాలి.

ఒకసారి లోది కమిటీ నిరసనోద్యమంలో పాల్గొని– తిన్న పోలీసు దెబ్బలకు చనిపోతారేమోనని భయపడ్డాను. తలచుకుంటే ఇప్పటికీ నా ఒళ్ళు జలదరిస్తూంది. ఆనాటి దేశభక్తి ఎంత గొప్పదో ఊహిస్తేనే ఒళ్ళు పులకరిస్తుంది. ●


రాబడిని పెంచే లక్ష్మీ స్వరూపమైన
ధర రూ. 400/- మాత్రమే
**లక్ష్మీ గవ్వలు**
Lakshmi Gavvalu



లక్ష్మీ గవ్వలు లక్ష్మీ స్వరూపం. ఇందులో లక్ష్మీదేవి నివాసమై ఉంటుందని పురాణాలు ఉద్ఘాటిస్తున్నాయి. ఓ తెల్లని వస్త్రానికి పసుపు పూసి అందులో ఈ లక్ష్మీ గవ్వలను మూటగట్టి ఇంట్లో పెట్టుకుని పూజిస్తే కుటుంబ సభ్యుల మధ్య అభిప్రాయ బేధాలు తొలగి ఒకరికొకరు సహాయ సహకారాన్ని అందించుకుంటూ ఆనందంగా జీవితాన్ని గడుపుతారు. రాబడి పెరుగుతుంది. అనారోగ్యం తొలగుతుంది. వ్యాపార స్థలంలో పెట్టుకుంటే వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. పనివాళ్ళు నుండి మీకు ఎటువంటి ఒత్తిళ్ళుండవు. మీరు కోరిన విధంగా మీపై గౌరవ మర్యాదలతో పనిచేస్తారు. ఉద్యోగస్తులు జేబులో పెట్టుకుంటే తోటి ఉద్యోగస్తులనుండి సమస్యలు రావు. ఈ గవ్వలను తాకి ఏ పని మొదలెట్టినా అది విజయవంతమౌతుంది.

డా॥ మల్లంపల్లి రామలింగ శాస్త్రి

పై పవిత్ర సామగ్రి కావల్సినవారు మాకు ఫోన్ చేసి మీ అడ్రస్ తెలియజేస్తే, పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్ మ్యాన్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

Estd. 1975
: 09840259871, 04424837505
BAKTHITODAY PAVITHRA SAAMAGRI PARISODHANA NILAYAM
Balabharathi Nilayam, Post Box No. 2645, New No. 49
Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024
www.bakthitoday.blogspot.com ; www.indiamart.com/bakthitoday-pavithra


## విచిత్ర కవితా మాలికలు!

పద్యం అంటే నాలుగు పాదాలు మాత్రమే వుంటాయి, ఛందస్సులో కూర్చబడుతుంది. తేటగీతి, ఆటవెలది వంటి చిన్న పద్యాలైనా, ఉత్పలమాల, శార్దూలం వంటి పెద్ద పద్యాలైనా నాలుగు పంక్తులతో కూడుకొని వుంటాయి.

ముప్పయి పంక్తులు ఒకే పద్యంగా చెప్పినవాళ్ళు అరుదు. ఛందోలక్షణాలు తప్పకుండా నాలుగు పంక్తులకంటే ఎక్కువగా చెప్తే 'మాలికా కవిత్వం' అంటారు. అనేక పంక్తులు మాలగా గుచ్చినట్లు చెప్పడం మాలికా కవిత్వం. ఈ పద్ధతి ఇతర భాషల్లో ఉన్నట్టు లేదు. మన తెలుగుభాష పద్యమూ, మాలికాపద్యం ప్రత్యేక విశిష్టగొన్నది.

శ్రీకృష్ణదేవరాయుల భువనవిజయంలో ఓ రోజు కవి గండపెండేరం తీసుకువచ్చి 'దీనిని స్వీకరించడానికి అర్హులైన కవి ఎవరో తెలపండి' అన్నారు. అందరూ నిశ్శబ్దంగా వున్నారు.

అప్పుడు అల్లసాని పెద్దనలేచి 'నావంటి పండితులు లేరని మీకు తెలీదా నాకివ్వండి' అంటూ 30 పంక్తులలో ఆశువుగా ఉత్పలమాల ఛందస్సులో అప్పటి కప్పుడు చెప్పాడు.

**"పూత మెఱుంగులుం పసరు పూపబెడంగులు చూపునట్టి వా**
**కైతలు, జగ్గునిగ్గు నెనగావలె, కమ్మన కమ్మనవ్వలెన్**
**రాతిరి యున్ బవల్ మఱపురాని హోయల్ చెలి......**
**భారత వధూటీ తపనీయ గర్భనికటీ భవదాన సపర్వ**
**సాహితీ భౌతిక నాటక ప్రకర భారత భారత సమ్మతో ప్రభా**
**శీత నగాత్మజా గిరిశ శేఖర శతమయూఖ రేఖికా**
**పాతసుధాప్రపూర బహుభంగ ఘుమంఘుమ ఘుంఘుమార్భటీ...**
**చేతము చల్లజేయవలె జిల్లన జల్లవలెన్ మనోహర**
**ద్యోతక గోస్తనీ ఫలమధు ద్రవ గోఘృత పాయస ప్రసా**
**రాతి రస ప్రసార రుచిర ప్రసరంబుగ సారెసారెకున్"**

**పెద్దన్న ప్రతిభకు సాటిలేరెవ్వరున్** అంటారు పెద్దన. సంబరమందిపోయాడు రాయలవారు. వెంటనే సింహాసనం నుంచీ లేచివచ్చి మెచ్చి పెద్దన కాలికి గండపెండేరం తొడిగాడు. అదీ కవుల పస రస రమ్య భావుకత. ●



# ఎత్తరా మన జాతి జెండా

## పింగళి వెంకయ్య రూపుదిద్దిన జెండా

ఎత్తరా మనజాతి జెండా
చిత్తమే ఉప్పొంగుచుండా
గాలి తరగలు తేలియాడే
మూడు రంగుల పూల దండా.
మాననీయుల త్యాగశక్తికి
ఆనవాలుగా నిల్చినట్టిది
శాంతిమార్గం వీడకుండా
శ్వేతజాతిని గెల్చినట్టిది...
దిక్కు తోచని భారతీయులు
ధీరవరులుగ మార్చినట్టిది
దేశభక్తిని గుండె గుండెను
మోసులెత్తగా చేసినట్టిది.

-సౌజన్యం : ఈదుపల్లి వేంకటేశ్వరరావు విరచితం, ఆంధ్రప్రదేశ్ సంచిక

# విశ్వంజీ జనవరి 8న చెన్నయ్ వస్తున్నారు!

## -ఆరునెలలు అమెరికా సంయుక్త రాష్ట్రముల్లో దిగ్విజయ యాత్రను చేసారు

అట్లాంటాలో జరిపిన దత్తజయంతి మహోత్సవానికి అమెరికా సంయుక్త రాష్ట్రముల్లోని విశ్వంజీ భక్తులందరూ విచ్చేసారు. 'ఓం సాయి రామ్ గురుదేవదత్తా' జయధ్వని మారుమ్రోగింది. God is one భగవంతుడొక్కడే! ఎవరు ఏ పేరుతో పిలిచినా ఆయన అనుగ్రహిస్తాడు. ఆయన కోరేది ప్రేమ, అకళంక భక్తి. 'సర్వదేవ నమస్కారం కేశవ ప్రతిగచ్ఛతి' అన్న సనాతన ధర్మ వాక్యమునే ఆయన శిరోధార్యంగా భావిస్తారు. ఎవరు ఏ మతస్థులు వచ్చినా- వారిని ఆదరపూర్వకంగా పలుకరిస్తారు. విశ్వకుటుంబ స్థాపనమే నా ధ్యేయం- అమెరికా భారతదేశాలు కలిస్తే- ప్రపంచంలో తిరుగులేని బలిమి చేకూర్చుకుంటుంది- అన్నారు. విశ్వంజీ మాటలు సత్యం కావడానికి ప్రతిపాదికగానేమో భారత సంపూర్ణ స్వాతంత్ర్య వార్షికోత్సవంనాడు (జనవరి 26కు) ఒబామా న్యూఢిల్లీ వస్తున్నారు. భారత అమెరికా స్నేహానికిదో మంచి పునాది కావచ్చు. ఈ రెండు ప్రజాస్వామ్య దేశాలూ ఒకటి ఐతే టెర్రరిస్టుల బాధ తగ్గనూ వచ్చు. ఇరుదేశాలు ఇచ్చిపుచ్చుకునే సాంకేతిక శక్తితో- బలిష్టం కాగలదని తలుస్తున్నాం.

విశ్వంజీ విశ్వయోగిగా అర్ధప్రపంచం గుర్తించింది. అందుకే ఆయన 6 నెలలు అమెరికాలోను 6 నెలలు భారతదేశంలోనూ ఉంటున్నారు. మార్చిన 5న తన పుట్టినరోజు వేడుకల్ని గుంటూరు భక్తులు చేసుకోవడానికీ, దత్తజయంతిని అమెరికా భక్తులు జరుపుకోవడానికీ అంగీకరించారు. గత కొన్ని సంవత్సరములుగా ఈ సాంప్రదాయం కొనసాగుతున్నది.

కృష్ణనగర్ 3వ వీధిలోని విశ్వమందిర్‌లో దర్శనమిచ్చే విశ్వంజీ, భక్తులు పెరగడంతో- మరో ప్రదేశంలో చిన్న ఏర్పాటు చేయాలని 25 ఎకరాల్ను సేకరించారు. అది రాను రాను 100 ఎకరాల విశ్వనగర్‌గా రూపులు దిద్దుకుంది.

పచ్చని దుప్పటీ కప్పుకొన్నట్టుగా ఉండే నేల, నీలినింగి తాకేటువంటి హోమ పొగలు చూస్తుంటే- ఇది అమరావతియా, బృందావనమా? ఏదన్నదీ చెప్పలేము. ఇదాయన తపశ్శక్తి! కానిచో ఓ పదియేండ్లలో ధార్మిక రాజధానీ నగరంలా 'విశ్వనగర్' నిర్మాణమవుతూంది.. నేషనల్ హైవే నెం 5 చేరి ఉన్న విశ్వనగర్ చిన్నకొండ్రుపాడు దగ్గర ఉన్నది. మార్చి 5న విశ్వంజీ జన్మదినోత్సవం అత్యంత వైభవంగా విశ్వనగర్ లోనే జరుగుతుంది. అమెరికా నుంచి భక్తులు కుటుంబాలతో వస్తారు. చినకొండ్రుపాడు, ప్రక్క గ్రామాల్లోని ప్రజలు తరలివస్తారు. వీరందరికీ రెండు పూటలూ దధిక్షీర ఘృతమైన భోజనం పెడతారు. పంక్తులు వెనకాల పంక్తులు భోజనం చేస్తూంటారు. హోమాలు, యాగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సత్కారాలు ఎన్నెన్నో ఎన్నెన్నో!



పున్నమి జాబిలి వంటి మోము, పూర్ణచంద్రికల వంటి శిరోజాలు
నుదుటి ఆకాశంలో నిండు సూర్యుడున్నట్టి బొట్టు
విశ్వయోగి విశ్వంజీ గాక మరెవ్వరికి ఉంటుంది!

అలా ఒక సంవత్సరం వచ్చిన భక్తులు, మరు సంవత్సరం, మరు సంవత్సరం వస్తూ మరో కొంతమంది భక్తుల్ని తీసుకుని వస్తారు. మార్చి 3,4,5,6 తేదీలందు విశ్వనగర్‌లో అడుగుపెట్టలేము. ●

# పదం అతనిదైతే పలుకు ఆమెది!

## నేనే ఆమె! ఆమే నేను అనుకున్న భీమన్న సతీమణి - హైమవతీ భీమన్న

ధీరవనిత హైమవతీ భీమన్న, మా బోయిభీమన్న సతీమణి, భీమన్న ప్రతీపలుకూ ప్రేమరసాస్వాదన చేస్తుంది. అందుకు ఆయన 'రాగోదయా'న్నే నెక్కువగా ప్రేమిస్తాను. ఎన్నో రాగఅనురాగాలను ప్రోదిచేసిన కవితలు మాధవీలతల వలె అలుముకున్న మనోహర కావ్యం. పాటల గుచ్ఛమను కావ్యం అనుకోవచ్చునో లేదో తెలియదు కానీ భీమన్న విరచితమైన రాగోదయం నాలో సాహితీ చిగుళ్ళను మొల కులు చేసింది.

ప్రతీ మొగవాని వెనుకా ఓ స్త్రీ బలంగా ఉంటుం దంటారు– నాకు తెలిసినంతవరకూ బోయిభీమన్న వెనుకా హైమవతీ భీమన్న ఉన్నది. నే చదివిన ఓ కవిత ప్రకారం చెప్పాలనుకున్నప్పుడు– 'ఆలోచన అతనిదైతే అంతరంగం ఆమె! ఊహ అతనిదైతే ఊపిరి ఆమె!'– ఈ ఉపమాన మెందుకో నామనసున దోరగా మెలిగింది. భీమన్న కవి, హైమవతి కళారాధకురాలు. నాటకాల్లో నటిస్తూండేది. ఆమె సాంగత్యం సినిమావారితో ఎక్కువగా ఉన్నా– సినిమా వ్యామోహం వైపు మొగ్గుచూపలేదు. అయితే సుప్రసిద్ధ నటీమణి శాంతకుమారి దర్శకదిగ్గజం పి. పుల్లయ్యగారి కుమార్తె పద్మతో కలిసి ఎన్నో పాటలు పాడిన గాయనీమణి, ప్రసిద్ధ గాన కూర్పరి బాలాంత్రపు రజనీకాంతారావు, మల్లిక్ గారు హైమవతి శ్రావ్య స్వరమును జూచి ఆకాశవాణిలో యెన్నో పాటలు పాడించారు. ప్రసిద్ధ గాయని పి.సుశీల, ఆకాశవాణి గాయని వింజమూరిలక్ష్మితో కలిసి ఎన్నో పాటలు పాడారు. 1948 నుంచీ 1954 వరకూ ఆమె ఆకాశవాణిలో ఎన్నో పాటలు పాడారు. పాట పల్లవియైతే నాటకం చరణం. 1954 సంIIములో హైమ మద్రాసులోనే ఎస్ఎల్సీ పాసయ్యి తరువాత నాటకాల్లో నటించాలనే ఉత్సుకత కలిగింది. సినిమా నటుడు హరనాథ్ హేమ క్లాస్‌మేట్. హరనాథ్‌తో నాటకాల్లో నటించినా మగవేషాలను ధరించడంలోనే ఉత్సుకత చూపింది. 1954 సంIIములో ఆకాశవాణి గాత్రపరీక్ష (ఆడిషన్)లో ఉత్తీర్ణురాలైన తరువాత మరో సినిమా నటుడు జె.వి.రమణమూర్తి, నండూరి విఠల్, శారదా శ్రీనివాసన్, చిరంజీవి వంటి హేమాహేమీలతో 300 ప్రదర్శనల్లో నటించిన,



భీమన్న - హైమమ్మ

స్థానం నరసింహారావుగారి 'సారంగధర' నాటకంలో నటించించిన హేమ స్థానం వారి ప్రశంసలందు కున్నదంటే హైమ ఎంతటి కళా ప్రతిభ కలదో చెప్పకనే తెలుస్తుంది.

గాయనిగా పేరు సంపాదించినా 'గాయని' కాలేదు. నాటకాల్లో నటించినా నటీమణిగా కొనసాగలేదు. బి.ఏ.బిఇడి పట్టాలనందుకుని ఉపాధ్యాయినిగా 1964 నుంచీ 1995 సంIIములో రిటైర్ అయ్యేదాకా ఆ పదవిలోనే కొనసాగారు. హైమవతి జీవిత మలుపులన్నీ ఈ ఉపాధ్యాయవృత్తిలో ఉన్నపుడే జరిగాయ్. 'ఆంధ్రప్రభ' దినపత్రికలో సహ సంపాదకునిగా పనిచేస్తున్న బోయి భీమన్నతో పరిచయమైంది. ఆ పరిచయం ప్రేమగా మారింది. ఆ ప్రేమ పెళ్ళికి దారి తీసింది. నాలుగు దశాబ్దాల వివాహ జీవితంలో ఇద్దరు ఆడపిల్లలకు తల్లి అయింది.

ఉద్యోగవిధులను చక్కగా నిర్వహిస్తూన్న హైమకు 1992 సంIIములో 'ఉత్తమ ఉపాధ్యాయిని' అవార్డు నిచ్చారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ స్టడీస్ వారు శిక్షారతన్ అవార్డు యిచ్చారు. 1981 సంIIములో మలేషియాలో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో ప్రసంగించే బంగారు అవకాశాన్ని పొందిన హైమ **కవులను అలరించే పురి కౌలాలంపురి** అనగానే సభ సభంతా పులకరించిపోయింది.

ఆమె అధ్యాపకురాలిగా ఉన్నప్పుడు కవితాభిలాషతో భీమన్నను తరచు కలుసుకోవడంతో, భీమన్న ఆమె అభి మానాన్ని, నిరంతరం ఉండే సహచరిగా చేసుకోవాలనే తలంపుతో 'నీవు నన్ను పెళ్ళి చేసుకుంటావా?' అని అడగడం, ఆమె సరే ననడంతోనే – భారత కోకిల సరోజినీ నాయుడు స్ఫురణకు వస్తున్నది. బెంగాల్‌లో పుట్టి హైదరాబాద్‌లో పనిచేస్తున్న కులీన బ్రాహ్మణ కుమార్తె సరోజిని, నాయుడు కులంలో జన్మించిన గోవిందరాజులు నాయుడిని ప్రేమించి పెళ్ళిచేసుకోవడమో సంచలన

(తరువాయి 23వ పేజీలో)



ఆనాటి హైమ



ఈనాటి హైమ



ఇద్దరు కుమార్తెలతో భీమన్న హైమ దంపతులు

# బ్రహ్మశ్రీ కుప్పా వేంకటకృష్ణమూర్తి గణపతి సచ్చిదానంద ప్రశస్తి!

అరసి అరసి చూడ ఆయనలో రామాయణం, భారతం, భాగవతం, పంచతంత్రం, దశకుమారచరిత లెల్లయు కలవు ఏమి యెఱుంగని వాడుగనుండు యేమని చెప్పుదునొకో- ఆయన్ను గురించి వ్రాయుటకు మరో జన్మవలయును - అని వ్రాద్దామనుకుంటే- ఇయ్యది మైసూరు అవధూత దత్తపీఠ విద్యాధికారి సజ్జన నుతుండు, ఒజ్జగు మా శ్రేయః కాముకుండు, బహుముఖ విజ్ఞాశీలి, బ్రహ్మజ్ఞాన పరుండు శిష్టుండు వశిష్ఠుండన్నా అతిశయోక్తి కాని **బ్రహ్మశ్రీ కుప్పా వేంకట కృష్ణమూర్తి వర్యులకు మైసూరు దత్త పీఠం ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ దత్త విజయా నందస్వామివారు వ్యాసపూర్ణిమ సందర్భముగా శ్రీ గణపతి సచ్చిదానంద ప్రశస్తి బిరుద ప్రదానం చేయడం, అస్మదాదుల హృదయం ఆనందకందితమైనది.**

'ఆనందం అర్ణవమైతే అనురాగం అంబరమవుతుందని శ్రీశ్రీ అన్న మాటల నిక్కడ నుగ్గడిస్తూ బిరుద స్వీకారకర్త శ్రీకుప్పా వేంకటకృష్ణమూర్తి మహోదయులు, శీలగుణ సంపన్నులు సీసపద్యంలో చెప్పిన కృతజ్ఞతనిందు పొందుపరుస్తున్నాం.

**చిలుక పొందెదు మెప్పు పలుకు నేర్పినవాని**
**చలువయే యని యంచు తెలిసివచ్చె**
**ఈ సువాసనలెల్ల ఏయింటి యింగువో**
**తలపగా ఈనాడు తెలిసివచ్చె**
**పిననాట నక్షర భిక్ష పెట్టినవారి**
**విలువలే ఈనాడు తెలిసివచ్చె**
**గురువుల కృపయున్న కూడు కీరితియంచు**
**స్థిరముగా ఈనాడు తెలిసివచ్చె**
**ఇన్ని ఉత్తమ దీప్తుల యెదుట - ఇట్టి**
**వెలుగు మొలకకు హారతి వెట్టి రనగ**



**అద్ది యా వెల్గునొక యింత ఆదరించి**
**దీప్తి పెంచుటకే యంచు తెలిసి వచ్చె** - అన్నారు.

'మర్యాదరాముడు' పేర్మిపేరు ఒక్క దశరథ తనయునికే దక్కినది. ఆ మర్యాదలక్షములను లేశమాత్రమూపోని, బ్రహ్మశ్రీ కుప్పా వేంకట కృష్ణమూర్తి వర్యులను 'మర్యాదకృష్ణుడు' అంటూ అభినందిస్తున్నాం. బిరుద ప్రదానం చేసిన గురువర్యులు శ్రీశ్రీశ్రీ దత్త విజయానంద తీర్థులను సదానంద విజయానంద తీర్థులునుచు అంజలి ఘటిస్తున్నాం. ●

---

**(22వ పేజీ తరువాయి)** వార్తయింది. ఈ కులాంతర వివాహాన్ని సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం జరిపించారు. ఇక్కడ హైమ కోస్తా జిల్లాలోని పేరూరు గ్రామవాసియైన కొత్తూరి సుబ్బయ్యదీక్షితులుగారి కుమార్తె. నిప్పును కూడా కడిగి శుభ్రం చేసుకునే కుటుంబం. ఏడుగురు అన్నదమ్ముల తరువాత హైమ ఒకే ఒక గారాల ఆడపడుచు. ఎంతో అల్లారుముద్దుగా పెరిగిన ఆడపిల్ల. తండ్రి తెలుగు పండితుడు. ఉద్యోగరీత్యా మద్రాసులో స్థిరపడ్డాడు. ఇక్కారణంగానే హైమవతి చెన్నపట్టణంలోనే ఎస్సెల్సీ వరకూ చదువుకున్నది. డా॥వి.యన్.శర్మ, ఎల్లెన్‌శర్మగారి చిల్డ్రన్ గార్డెన్ స్కూల్లో ప్రాథమిక విద్య, కేసరీ ఉన్నత పాఠశాలలో ఎస్సెల్సీ చదువుకున్నది. విద్యావంతురాలు.

బోయిభీమన్న హరిజనుడు. హైమ శ్రోత్రియ బ్రాహ్మణ కన్య, ఓ హరిజనుణ్ణి వివాహమాడడం సాధారణ విషయం కాదు. ఎంతో మనోస్థైర్యం, ధీరత్వం ఉండాలి. పెళ్ళి అనేది నూరేండ్ల పంట. ఇది పాలపొంగులా పొంగి చల్లారిపోయే ప్రేమకాదు. ఈడుజోడూ ఉందా అంటే లేనేలేదు. హైమకన్నా భీమన్న ఇరవైయేండ్లు పెద్దవాడు. వేసుకునే విసనకర్రలోని ఆకుల్లా అన్నీ ప్రశ్నలే! ఏఁవీ లేదనుకుంటే అదో వింజామర.

హైమకూ, భీమన్నకు బంధమును బ్రహ్మయ్య ఎప్పుడో రాసిపెట్టుంటాడు. సమాజాన్ని ధిక్కరించి భీమన్నను పెండ్లాడింది. సూర్యోదయం ఆకసంలోని చీకట్లను తురిమేసినట్లు హైమకట్టుబాట్లను తురిమేసింది. ఆమె హైమవతీ భీమన్నగా 40 సంవత్సరాలు కాపురం చేసింది. మనం పుట్టుకా, చదువు, సంధ్యలు, పెళ్లీ పిల్లలను కనడం వరకే తెలుసుకున్నాం. భీమన్న శివసాయుజ్యమైన తరువాత (భీమన్నకు శివభక్తి ఎక్కువ) హైమవతీ భీమన్నగా, భీమన్న కళాపీఠం నెలకొల్పి భీమన్న సాహితీ జీవితాన్ని ప్రేమిస్తూ, ఆయన రచనలన్నిటినీ గ్రంథాలుగా ప్రచురిస్తూన్నది. అముద్రిత రచనల్ని ముద్రించడం, ముద్రిత రచనల్ని పునర్ముద్రించడం భీమన్న పేరిటసాహితీ సదస్సులు నిర్వహించడం, కవులకూ, రచయితలకూ భీమన్న పురస్కారం (రొఖ్ఖ పురస్కారమే) ప్రదానం చేయడం, భీమన్న పుట్టిన మామిడి కుదురులో భీమన్న స్మారక గ్రంథాలయం- ఆమె రచయిత్రి అయినందున- భీమన్న రచన 'పాలేరు' నుంచీ పద్మశ్రీ బిరుదు అందుకునేంతవరకూ భీమన్న రచనా జీవితాన్ని వ్రాస్తున్నారు. మొదటి భాగం పూర్తయింది. రెండవ భాగం రచనా ప్రాయంలో ఉన్నది.

**కవి భీమన్న చనిపోయిన తరువాత ఆయన రచనా ప్రచురణంతో- సాహితీ భీమన్నను జీవింపచేయాలన్నదే ఆమె సంకల్పం, ధ్యేయం, చనిపోయిన మరునాడే భర్తలను మరచిపోయే భార్యలున్న యీ నవనాగరికపు ప్రపంచాన్ని చూస్తూన్నపుడు- ఎంత అమాయకపు హైమావతీ భీమన్నా- యని అనవలసివస్తుంది.** త్రినేత్రుడైన పరమశివుడిపై తనకు భక్తి అంటుంది- కానీ ఆమె ఏ పూజలూ చేయదు. భీమన్న చివరికాలం వరకూ సేవలు చేయడమే గాకుండా దివంగతుడైన భీమన్న రచనలకు సేవచేస్తూ భీమన్నను చిరంజీవిగా నిలిచేట్టు చేస్తున్న హైమను గూర్చి ఎంత వ్రాసినా కొంతే అవుతుంది. ఆమెకు రెండు కన్నుల్లా ఇద్దరు కుమార్తెలు పెద్దమ్మాయి హేండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ డెవలప్‌మెంట్ ఆఫీసరు. రెండవ అమ్మాయి ఎం.ఏ. స్పెషల్ గ్రేడు డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తూంది.

'ధీర కంపనా! మగధీర కంపనా' యనెడు 'పల్లెటూరిపిల్ల' (చిత్రం)లా పల్లెటూరులో పుట్టి, పట్నవాసంలో విద్యనభ్యసించి, అధ్యాపకురాలై- భీమన్న ఫౌండేషన్ అధ్యక్షురాలుగా సేవలు చేస్తున్న 'హైమ'ను భీమన్న కృతి, **ఇందీవరాక్షిగా హిమవంతు సంతుగా చిత్రమై శిల్పమై నాభియైనావూ! చైతన్యదీపికా స్పందన వీవు** అంటూ శతంజీవోభవా అంటూ ఆశీర్వదిస్తున్నాను. ●

*Compliments from*
**Sri Krishna Bhat**
*When you come to*
*Holy Pilgrimage Centre Tirupati & Tirumala*
**WOOD SIDE ANNEXE**
Opp. to Govindarajulu Temple, 20. E.car Street, Tirupathi.
**WOODSIDE**
Ring Road, Tirumala. Ph : 517504
**HOTEL WOODSIDE**
E.Car Street, Tirupathi. Ph : 2284464

# గాంధీలంటారు! గాంధేయం అంటారు!

## గాంధేయ మార్గపథగాములున్నారా?

*-ఆఁ మన 'మారుతి' ఉన్నాడు! మనవాడు! మనసున్నవాడని మద్రాసులో చెప్పకోవచ్చు-*



వర్థమాన ప్రపంచంలో స్నేహం అంటే ఉత్తుత్తిగా మాట్లాడుకోవడం, లేదా వ్యసనాల లంపటం, దూదుంపుల్లాదుక్కిడి పుల్లా ఆటలూ యిసుకపోసుకుని ఓ చీపురుపుల్లను దాచి వెతుక్కోమనడం, ఓ కవి చెప్పినట్లు కత్తిని కుత్తుకపై నుంచడం – మెడపై వేలాడించడం! కాలమూ, రాజకీయమూ రెండూ మార్కెట్లో దొరుకుతాయ్. స్నేహం, సేవలనేవి కొనుక్కుంటూ దొరికేవి కావు. అలసట లెక్కించకుండా, అహరమూ కష్టపడి అంకితమైననాడు అవి నీ పరమవుతాయ్. నిన్నసాధ్యుణ్ణి చేస్తాయ్. రామాయణంలో మారుతి చేసిన అంకిత సేవభక్తియై, రామనామ స్మరుణ్ణి చేసింది. అలాటి ఓ మారుతి గాంధీపై భక్తితో గాంధీ మార్గాన్నెన్నుకున్నాడు. ఆ గాంధేయ మార్గంలోనే నడిచాడు. ఇప్పుడీ వ్యాసపరంగా చెప్పబడే మారుతి మన తెలుగువాడే! మనముంటున్న మద్రాసువాడే! నెల్లూరు నుంచీ వచ్చి యిక్కడ విద్యాభ్యాసం చేశాడు. ఇక్కడేవాసముంటున్నాడు. విద్వాన్ దశరథరామిరెడ్డి మారుతి నా స్టూడెంట్‌యని సగర్వ సంతోషవదనుడై చెబుతూంటారు.

నెల్లూరు నుంచీ ఆయన తల్లితండ్రులు కోటయ్యనాయుడు, చెంచులక్ష్మీ దంపతులు వ్యాపారరీత్యా మద్రాసు వచ్చి స్థిరపడిపోవడంతో మారుతి (మారుతీ నాయుడు) విద్యాభ్యాసం ప్రాథమిక విద్య చిత్తా నుంచీ, న్యాయశాస్త్ర పట్టా అందుకునే వరకూ మద్రాసే మధుర ఆశు (శ) అయింది. సర్వసాధారణంగా న్యాయవాద పట్టా పొందినవారే సేవారంగ చిత్తాలో తమకో పేజీ కేటాయించుకుంటారు. అది వారికో ఫేసుబుక్కయిపోతూంది. ఆనాడు ఫేసుబుక్కులు లేవు, ఫేజు ఫేజుగా ఎదగడమనేదే ఫేస్‌బుక్.

కళాశాలలో చదువుకుంటూన్నప్పుడే మారుతికి గాంధీ పథం బాగా నచ్చింది. రోటరీక్లబ్ మెంబర్‌గా ఉంటూ ఆయన గాంధీ పథంలో నడిచేవారు. గాంధీ అహింసా విధానం, ఆయన దేశీయ ప్రేమ, వారిని బాగా ఆకట్టుకున్నాయి. కళాశాలలోని సహవిద్యార్థులను గాంధేయమార్గంలో నడపటం సముచితమనీ, మహాత్మాపథంలో దేశానికి, పీడితవర్గానికీ సేవచేసినట్లవుతుందని అహరమూ కృషిచేసేవారు. ఖాదీ గ్రామోద్యోగ భవన్ ద్వారా విస్తృత సేవలందించవచ్చునని గట్టినమ్మకం యేర్పరచుకున్నారు. యూత్‌ఫోరమ్ ఫర్ గాంధేయన్ స్టడీస్, హరిజన సేవా సంఘం సభ్యునిగా ఆయన కార్యక్రమాలను తీవ్రం చేసారు. అంటరానితనాన్ని అడుగడింపచేసే కృషి శ్లాఘనీయమైనది. తదుపరి గాంధీమార్గంలో నడుస్తున్న వినోభా బావేలా పాదయాత్ర చేసారు. సైకిల్ ర్యాలీలు నిర్వహించారు. మారుతి ఏ కార్యక్రమం చేసినా అందు యువత పాల్గొనేట్టు చేసారు. మారుతిని చాలా వరకూ ప్రోత్సహించినది నిర్మలా దేశ్‌పాండే. ఆమె తన గురువు అంటారు. గాంధీ ట్రస్టులో సభ్యత్వం తీసుకున్న తరువాత అలుపెరుగకుండా పనిచేస్తున్నారు. సునామీ బాధితులకు **మా గాంధీ ట్రస్టు** ద్వారా ఎన్నో కార్యక్రమాలను చేసారు. ఇన్నిన్ని కార్యక్రమాలు చేయడం వల్లనే 'మాగాంధీ ట్రస్టు' అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. త్యాగరాజునగర్‌లోగల టక్కర్ బాబా విద్యాలయంలో ప్రత్యేక విద్యా శిబిరాలను నిర్వహించారు. నిరుపేద విద్యార్థులకు వృత్తి విద్యాశిక్షణ లేర్పరచి వారికి మంచి ఉపాధి లభించే మార్గం చూపారు. విద్యార్థుల మధ్య వక్తృత్వ, వివిధ పోటీలను నడుపుతూ, వారిలో ఉత్సుకతను పెంచుతున్నారు.

గాంధీ సూత్రాలను వ్యాప్తి నొందించడంలో మారుతిని విదేశాలలోని సంఘాలు తమ తమ దేశాల్లో పర్యటించడానికి ఆహ్వానాలు పంపారు. చైనా, జపాను, యునైటెడ్ కింగ్‌డమ్ వెళ్లి ఉపన్యాసాలిచ్చివచ్చారు. అక్కడి వారిని గాంధేయమార్గంలో కల విశేషాలను విశ్లేషించారు. సామాన్యుడైన మారుతి అసమాన కార్యక్రమాల్లో అసాధారణమైన ప్రతిభను చూపారు. అశోక్‌నగర్ మొదటి మెయిన్ రోడ్డులో ఆయనకో పెట్రోలు బంకు ఉన్నది. ఆయనెపుడూ అక్కడ ఉండరు. ఇరవై నాలుగంటలూ కార్యక్రమాల్లోనే నిమగ్నమై ఉంటారు. ●

## బాపూజీ సేవలకంకితమైన మారుతి

## నమో నమో బాపూ! న్యాయమార్గమే చూపూ!

ఒకప్పటి తెలుగు సినిమాల్లో మనం విన్నపాట. ఎందరో తెలుగు రసికులు ఆ పాటను మననం చేసుకుంటూ మురిసిపోయేవారు. వీరిలో విద్యార్థులూ, నాయకులూ ఎందరో ఉన్నారు. వారికి పాట వింటూ ఊపేగా, ఊగిపోయేవారు. వారెవ్వరూ గాంధీమార్గంలో నడవనూ లేదు; గాంధీ గారి సూక్తులను మననం చేయడం కూడా మానేసారు.

మద్రాసు నగరంలో మారుతీ అనే యువకుడు (ఇపుడు పెద్దవాడయ్యుంటాడు లెండి) గాంధేయమార్గంలో విశేష కృషి చేసాడు అనడం కూడా తప్పే! చేస్తున్నాడు. ఆయన తెలుగువాడు కావడం ఇక్కడ స్థిరపడ్డాడని చెప్పుకోవడం ఆనందంగా ఉన్నది. ప్రముఖాంధ్ర ఆశీర్వదిస్తున్నది.


*Lovely Stay at Holy Tirupathi* *The Gateway of Lord Balaji*

**HOTEL MAYURA**

204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)
(Opposite Bus Station)
Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911
e-mail : mayurahotels@yahoo.co.in, Grams : "MAYURA"

## శ్రీ.వి. రావ్ పేజీ (గోటేటి వేంకటేశ్వరరావు)

ధీరులారా! కుక్కపిల్లల అరుపులకు భయపడకండి! ఆకాశం నుండి పడే పిడుగులను లెక్కచెయ్యకండి! లేవండి! కార్యశూరులు కండి, మీరు మహత్తర కార్యాలను సాధించగలరు. - స్వామి వివేకానంద



## ఇండోనేషియా టీవిలో గాయత్రి మంత్రం

ప్రపంచంలో ఇస్లామీయులు అధికంగా నివసించే ఇండోనేషియాలోని వారి టీవి ఛానల్‌లో రోజూ ఉదయం వారి ప్రసారాలు గాయత్రీ మంత్రంతో ప్రారంభిస్తారు. కానీ మనం మన దేశంలో వందేమాతరం బడులలో పాడిద్దామంటే అడ్డంకి, సంస్కృతం నేర్చుకుందామంటే గోలగోల, జర్మనీ అయితే పరవాలేదుట. భగవద్గీతను జాతీయ గ్రంథంగా ప్రకటిస్తామంటే పార్లమెంటు, రాజ్యసభలు వాయిదాలు. ఎంతటి మూర్ఖులం. మనం జాతిపిత అంటూ గౌరవాన్ని అందించే ఆ మహానుభావుడు మహాత్మాగాంధీ ఏమన్నారో చూడండి. "సంశయాలతో సతమతమవుతున్నప్పుడు, సమస్యలు చుట్టుముట్టినపుడు, నిరుత్సాహం ఆవరించినపుడు నేను భగవద్గీతనే ఆశ్రయిస్తాను. భగవద్గీత స్వాంతన చేకూర్చే చల్లని తల్లి వంటిది." అని గాంధీజీ చెప్పారు. కనీసం పెద్దలు చెప్పినది వినకుండా అన్నిటికి హిందుత్వ, హిందుత్వ, కాషాయం అంటూ తీసిపారేస్తున్నాం. మనకు మంచి ఏదో తెలిసి కూడా దానిని విస్మరించి, ఎంత బోధించినప్పటికి లెక్కచేయక, మన మూర్ఖత్వాన్ని విడువక వినాశానికి దారితీస్తున్నాం మనకు సత్యమేదో తెలుసు, కాని అసత్యాన్ని, అబద్ధాన్ని, అధర్మాన్ని ఆచరిస్తూ, ధర్మాన్ని విడిచిపెట్టేస్తున్నాం. ఈ రాజకీయ నాయకులకు తమ మూర్ఖత్వంతో పదవి కోసం, ఆ పదవి ద్వారా వచ్చే సుఖం కోసం, డబ్బు కోసం తల్లి– చెల్లి– ఆలికి కూడా తేడా తెలియటం లేదు. వారిని గుడ్డిగా అనుసరిస్తూ మనమూ మూర్ఖుల్లా ప్రవర్తిస్తున్నాం.

* * *

## పిల్లలను బాంబులతో చంపటమా?

పాఠశాల అంటే సరస్వతీ నిలయం, ఆ పాఠశాలలో సరస్వతి ప్రార్థన వద్దన్న నాయకులున్న దేశం మనది. మన పొరుగుదేశం పాకిస్థాన్‌లో పవిత్ర యుద్ధం అంటూ పసిపిల్లలు చదివే పాఠశాలలో మారణాయుధాలను, బాంబులతోను దాడిచేసి దహనకాండ జరిపారు. దరిదాపుగా 141 మంది మరణించారు. ఇంకా చాలా మంది గాయాల బారినపడి ఆసుపత్రులలో వున్నారు. ఇంతటి దారుణం నే ఎక్కడా వినలేదు. వీరు మనుషులా? మృగాలా? మతమార్పిడి అంటూ పార్లమెంటు స్తంభింపచేసిన ఒక్క రాజకీయ నాయకుడూ ఈ చర్యను ఖండించలేదు. ఆ పిల్లల తల్లితండ్రులు ఎంత ఆశతో వారిని ఉదయం బడిలో దింపివుంటారు. మధ్యాహ్నానికి వారు శవాలయ్యింటా రని ఊహించి వుంటారా, ఇది ఆటవిక చర్య, పిల్లలు చదువు కోకూడదుట! చదివితే చంపేస్తారుట, ఇదెక్కడి న్యాయం? ఆ దేశంలో ఒక 'మాలా' సరిపోదు ఒక లక్ష 'మాలాలు' కావాలి. ప్రపంచం అంతా ఏకమయ్యి బుద్ధిచెప్పాలి లేకపోతే విర్రవీగిపోతారు. ఆ ఘటన జరిగిన మూడురోజులు టివిలు, పేపర్లకు ఇదొక వార్త. ఇప్పుడందరూ మర్చిపోయారు. ఇది ప్రపంచం తీరు.

* * *

## దర్శక శిఖరం కె. బాలచందర్



దర్శకశిఖరం అనే పదానికి అన్ని విధాల తగిన వ్యక్తి. భారతదేశం ముఖ్యంగా దక్షిణ భారతంలోని దర్శకులలో ఆయన శిఖరమే. తెలుగు, తమిళ సినిమాలు గర్వించదగ్గ దర్శకులలో అగ్రగణ్యుడు, తలమానికం, మకుటాయమానం ఇలా చెప్పుకుంటూ పోవచ్చు.

ఆయన కథలలో చూపించిన వైవిధ్యం, ఆయన కథానాయిక లకు ఉన్నంత ధైర్యం, వారిపాత్ర తీరుతెన్నులు అమోఘం. ఆయన ఒక పెద్ద యూనివర్శిటీ! నిజమే! ఎన్ని వందలమందిని పరిచయం చేశారో! నటీనటులనే కాదు. దర్శకులను, సాంకేతిక నిపుణులను – ఇలా చెప్పుకుంటూ పోవచ్చు.

విశాఖపట్టణం బీచ్, బీచ్ రోడ్డు ఇంత అందంగా వుంటుందా అనిపించింది. ఆయన నలుపు తెలుపు చిత్రం 'మరో చరిత్ర' చూసాక. ఆ సినిమా చెన్నై సఫైర్ థియేటర్‌లో 500 రోజులు ఆడింది. ఇంతటి చక్కిలిగింతలతో 'మన్మథలీల'ను చూపించవచ్చా? 'అంతులేని కథ'లోలా నాయికలు నిజ జీవితంలో అంత బోల్డ్‌గా వుండగలరా? 'ఆకలిరాజ్యం' శ్రీదేవి అంత బాగా నటించగలదా? రజనీకాంత్ మీసాలు తీసేసి 'తిల్లుముల్లు' కామెడీ సినిమా ఏమిటి, ఈయనకు మతిపోలేదు

కదా! మొఖం నిండా మచ్చలతో నాగేష్ హీరో ఏమిటి, కమలహాసన్ సినిమాలో రజనీకాంత్ గెస్ట్, రజనీకాంత్ సినిమాలో కమలహాసన్ గెస్ట్– ఇవన్నీ అందరికి అంతుచిక్కని ప్రశ్నలు కానీ ఆ అసాధ్యాలనన్నిటిని సాధ్యం చేసిన 'దర్శక శిఖరం'.

1975–85 మధ్యకాలంలో ఆయన ఒక్కొక్క సినిమా ఎన్నిసార్లు చూసి వుంటానో లెక్క చెప్పడం కష్టం. సినిమా అయ్యాక కనీసం ఒక రెండు రోజులు ఆ సినిమా గురించి ఆలోచించటం అలవాటయ్యింది. ఆయన తీసిన 'తన్నీర్ తన్నీర్' సినిమా, సినిమా దిగ్గజాలను సైతం నోటమాటరాకుండా చేసింది అంత గొప్ప స్క్రీన్‌ప్లే. మా 'సినీరమ' తమిళ పత్రిక కోసం ఆయనతో నేను, మా తమిళ సినీరమ ఎడిటర్ రామన్‌గారు చేసిన ఇంటర్వ్యూ అప్పట్లో 'టాక్ ఆఫ్ ది టౌన్'. నటి శ్రీవిద్య ఆ విషయం మాతో చెపుతూ 'డైరెక్టర్‌గారు ఇంతవరకూ చేసిన ఇంటర్వ్యూలో మీరు అడిగిన ప్రశ్నలు ఆయనకు నచ్చాయి. మీ పత్రికను ఆయన మెచ్చుకున్నారు' అని చెప్పింది ఆమె. కొంతమంది మరణం నన్ను కదిలిస్తుంది. ఇంకొన్ని రోజులు ఉండి ఉండొచ్చేమో అనిపిస్తుంది. ఇప్పుడు నాకు అదే అనిపించింది.

కె. బాలచందర్ దిగ్రేట్,

ఒకటే తాజ్‌మహల్!

ఒకటే ఎవరెస్ట్!

ఒకరే దర్శక శిఖరం! అదే కె. బాలచందర్!

* * *

## అసలు సిసలైన భారతరత్నలు శ్రీమదన్ మోహన్ మాలవియా, శ్రీ అటల్ బిహారి వాజ్‌పేయి





**కొ**న్ని అవార్డుల వల్ల వ్యక్తులకు గౌరవం వస్తుంది. కొందరు వ్యక్తుల వల్ల అవార్డులకు గౌరవం వస్తుంది. ఈ 'భారతరత్న' అత్యుత్తమ అవార్డు కొన్ని సంవత్సరాలుగా రాజకీయ వాతావరణంలో కలుషితమయ్యింది. కాని. ఇప్పుడు చాలా గొప్ప వ్యక్తులకు భారత ప్రభుత్వం 'భారతరత్న'లను ప్రకటించింది. అందరూ మెచ్చుకున్నారు. పార్టీలకతీతంగా స్పందించారు ఎవరో ఇద్దరు ముగ్గురు తప్ప. అది పెద్ద లెక్కలోకి రాదు.

వాజ్‌పేయి రాజనీతిజ్ఞుడు, కవి. ఆయనకు హిందూవాదం ముద్ర వేసినా పాకిస్థాన్‌కు స్నేహహస్తం అందించి, బస్‌యాత్ర జరిపి, కాశ్మీర్‌లోని నాయకులను కలుపుకున్న మహా మేధావి. హిందువు ఎవరికి హాని తలపెట్టడు అని నిరూపించిన నాయకుడు. స్వతంత్ర భారతదేశంలో అనేక కీలక పరిణామాలకు వాజ్‌పేయి సాక్షి. పదిసార్లు పార్లమెంటుకు రెండుసార్లు రాజ్యసభకు ఎన్నికై బిజెపి నాయకులలో 'ఉదారవాద'నేతగా పార్టీలకు అతీతంగా అందరిచేత ప్రశంసింపబడ్డ నాయకుడు. వాజ్‌పేయికి, పి.వి. నరసింహారావుగారికి రాజకీయాలకు అతీతమైన స్నేహబంధం వుంది. వారిద్దరూ సాహిత్యాభిలాషులు.

స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త, హిందూ మహాసభ నాయకుడు వాదన్‌మోహన్ మాలవ్యకు భారతరత్న పురస్కారం వరించింది. ఇది ఆయన 153వ జయంతి సందర్భంగా లభించింది. మదన్‌మోహన్ మాలవ్యగారి గురించి ఒక చిన్న సంఘటన చెపుతాను. ఆయన హిందూ బెనారస్ యూనివర్శిటీ కోసం చందాలు వసూలు చేస్తూ హైదరాబాద్ నిజాం నవాబుగారిని చందా అడిగారు. ఆయన ఇవ్వనని ఖచ్చితంగా చెపుతూ, హిందూ యూనివర్శిటీకి నేను చందా ఇవ్వడమేమిటి వెళ్ళిపొమ్మన్నాడు. అయినా మాలవ్యాగారు వినకుండా మొండిగా అక్కడే నిలబడ్డారు. నవాబుగారికి కోపం వచ్చి ఆయన చెప్పును మాలవ్యా మీదికి విసిరారు. మాలవ్యా గారు ఆ చెప్పును తీసుకుని బజారులో నిలబడి ఇది నిజాంగారి చెప్పు వారు హిందూ యూనివర్శిటీకి చందాకోసం వెడితే, ఇది ఇచ్చారు దీన్ని వేలం వేస్తున్నాను. పాటపాడండి అంటూ వేలం ప్రారంభించారు. ఆ వేలం జరిగితే తను అవమానం పాలవుతానని, హిందువులందరూ తనను ద్వేషిస్తారని, చెప్పు తక్కువ ధర పలికితే అదొక అవమానమని భావించిన నవాబు వెంటనే మాలవ్యాగారిని పిలిపించి ఎక్కువ మొత్తానికి తన చెప్పును తానే పాడుకుని డబ్బు చెల్లించి, మాలవ్యాగారిని గౌరవించి పంపించాడు. మదన్‌మోహన్ మాలవ్యాగారు అనుకున్న పనిని సాధించేవరకూ నిద్రపోని వ్యక్తి. హిందువులు విజ్ఞానాన్ని కాపాడడానికి నడుంకట్టిన మహానుభావుడు. క్షీణిస్తున్న హిందూ సంస్కృతిని కాపాడిన మహోన్నతుడు. దళితులకు ఆలయ ప్రవేశానికి కృషి చేసిన ఆదర్శనీయుడు. 'సత్యమేవ జయతే'కు ప్రాచుర్యం కల్పించిన మేధావి. వీరిరువురికి భారతరత్న ఇవ్వడం మన దేశాన్ని, సంస్కృతినీ గౌరవించుకోవడమే.